RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషణనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక


సంపుటి :11 సంచిక : 329 | మంగళవారం 10 మార్చి 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

# భారతీయుల భద్రతకు కేంద్రం కట్టుబడి ఉంది

- క్రూడ్ ఆయిల్ పరిస్థితిపై భారత ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది
- 'ప్రధాని మోదీ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు
- భారతీయుల కోసం హెల్ప్‌లైన్ నెంబర్లు
- గల్ఫ్ దేశాల ప్రభుత్వాలతో భారత ప్రభుత్వం చర్చలు
- దేశ ప్రయోజనాలకే అధిక ప్రాధాన్యం
- కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్

వార్త 2లో

పశ్చిమాసియా దేశాల్లో పరిస్థితులపై కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్ సోమ వారం రాజ్యసభలో కీలక ప్రకటన చేశారు. పశ్చిమాసియా దేశాల్లో పరిస్థితు లను భారత ప్రభుత్వం నిశి తంగా పరిశీలి స్తోందని అన్నారు. గల్ఫ్ దేశాల్లోని భారతీ యుల భద్రతకు కేంద్రం కట్టుబడి ఉందని తేల్చి చెప్పారు. ఆయన మాట్లాడుతూ.. 'ప్రధాని మోదీ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షి స్తున్నారు. పశ్చిమాసియా దేశాల్లో ఉన్న భారతీయులను భారత ప్రభుత్వం ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తోంది. గల్ఫ్ దేశాలు భారత్‌కి ముఖ్యమైన వాణిజ్య భాగ స్వాములుగా ఉన్నాయి'..'గల్ఫ్ దేశాల్లో ఉన్న భారత రాయబార కార్యాలయాలు భారతీయుల కోసం ఎప్పటికప్పుడు అడ్వైజ రీలు జారీ చేస్తున్నాయి.





## మాంచెస్టర్‌కు బయలుదేరి ఢిల్లీకి యూటర్న్ తీసుకున్న ఇండిగో

విమాన ప్రయాణికులకు దిగ్భ్రాంతి కలిగించే ఘటన సోమవారం నాడు చోటుచేసుకుంది. ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి మాంచెస్టర్‌కు బయలు దేరిన ఇండిగో ఫ్లయిట్ 6ఇ33 బోయింగ్ 787-9 డ్రీమ్‌లైనర్ అనూహ్యంగా గాలిలో ఉండగానే 'యూటర్న్' తీసుకుని వెనక్కి తిరిగొచ్చింది. ఇథియోపియా సరిహద్దు సమీపంలో ఇండిగో విమానం యూటర్న్ తీసుకుంది. అయితే దీనికి కారణం ఏమిటనేది వెంటనే తెలియలేదు.ఫ్లయిట్ ట్రాకింగ్ డాటా ప్రకారం, విమానం అకస్మాత్తుగా యూటర్న్ తీసుకోవడానికి ముందు ఇథియోపియా సరిహద్దులోని ఎయిర్‌స్పేస్ సమీపానికి చేరుకుంది.

వార్త 2లో

## రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నిక: రిటర్నింగ్ అధికారి

తెలంగాణ నుంచి నామినేషన్ దాఖలు చేసిన ఇద్దరు అభ్యర్థులు రాజ్య సభకు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ మేరకు ఎన్ని కల రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ తరపున వేం నరేంద్ర రెడ్డి, అభిషేక్ మను సింఘ్వీలు రాజ్యసభకు ఎన్నికైనట్లు ఆయన వివరించారు.





వార్త 2లో

## ఒలింపిక్స్ క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తాం



- యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీకి అంతర్జాతీయ ప్రమాణాలు
- తెలంగాణ క్రీడాకారులకు పూర్తి సౌకర్యాలు
- ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులకు శిక్షణ
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

వార్త 2లో



## ట్రంప్‌ను చంపడానికి ఇరాన్ కుట్ర?.. ఆ రెండు ప్లాన్స్ ఫెయిల్..

అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు సంయుక్తంగా ఇరాన్‌తో యుద్ధం చేస్తున్న సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 28వ తేదీన రెండు దేశాలు టెహ్రాన్‌లోని 30 చోట్ల బాంబుల వర్షం కురిపించాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ ప్రాణాలు కోల్పోయారు.

వార్త 2లో



2 లో..

## పార్లమెంట్‌లో చర్చలను ట్రంప్ ఎలా డిసైడ్ చేస్తారు..

## రిసార్ట్‌లో సౌకర్యాలు ఉండేవి ఇలాగేనా..

### వారిపై మంత్రి కొండా సురేఖ ఆగ్రహం

హైదరాబాద్,

వనస్థలిపురంలోని హరినవనస్థలి పార్క్‌లోని అనాణ్య రిసార్ట్‌ను తెలంగాణ అటవీశాఖ మంత్రి కొండ సురేఖ ఈరోజు (సోమవారం) ఆకస్మిత తనిఖీ చేశారు. ఈ క్రమంలో రిసార్ట్ మెయింటనెన్స్‌పై అసహనం వ్యక్తం చేశారు. కనీస వసతులు కల్పించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్లుగా నిర్వహణ ఓ ప్రైవేట్ సంస్థ లీజ్‌కు తీసుకుంది. మరో రెండు నెలల్లో ప్రైవేట్ వ్యక్తుల నుంచి ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ స్వాధీనం చేసుకొని అభివృద్ధి చేస్తామని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. పదేళ్ల సమయంలో ఒక్కసారి మాత్రమే ప్రభుత్వానికి ట్యాక్స్ చెల్లించారని తెలిపారు. రిసార్టులో పనిచేస్తున్న సిబ్బందికి కూడా జీతాలు ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. టాయిలెట్స్, స్విమ్మింగ్ పూల్, కాటేజ్, కిచెన్ మెయింటనెన్స్ ఎందుకు సరిగ్గా లేవని మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



## మైనార్టీ సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

### ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి గల్ఫ్ బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది ధర్మపురిలో ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి లక్ష్మణ్ కుమార్



మైనార్టీల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. సోమవారం ధర్మపురి పట్టణ కేంద్రంలోని షాదీ ఖానాలో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మైనార్టీ ముస్లీం మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. జగిత్యాల జిల్లాలో 590 మంది మహిళలు కుట్టు మిషన్లు కావాలని దరఖాస్తు చేసుకున్నారని మంత్రి తెలిపారు. మొదటి విడతలో 590 మంది మందికి కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నామని, మిగిలిన వారికి 99 రోజుల ప్రజాపాలన – ప్రణాళికలు అందజేస్తామని తెలియజేశారు. జిల్లాలో మైనార్టీ రుణాల కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సంబంధిత శాఖ మంత్రితో మాట్లాడి రుణాలు అందించడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు.

# మాంచెస్టర్‌కు బయలుదేరి ఢిల్లీకి యూటర్న్ తీసుకున్న ఇండిగో

న్యూఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి

విమాన ప్రయాణికులకు దిగ్భ్రాంతి కలిగించే ఘటన సోమవారం నాడు చోటుచేసుకుంది. ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి మాంచెస్టర్‌కు బయలుదేరిన ఇండిగో ఫ్లయిట్ 6ఇ33 బోయింగ్ 787-9 డ్రీమ్‌లైనర్ అనూహ్యంగా గాలిలో ఉండగానే 'యూటర్న్' తీసుకుని వెనక్కి తిరిగొచ్చింది. ఇథియోపియా సరిహద్దు సమీపంలో ఇండిగో విమానం యూటర్న్ తీసుకుంది. అయితే దీనికి కారణం ఏమిటనేది వెంటనే తెలియలేదు. ఫ్లయిట్ ట్రాకింగ్ డాటా ప్రకారం, విమానం అకస్మాత్తుగా యూటర్న్ తీసుకోవడానికి ముందు ఇథియోపియా సరిహద్దులోని ఎయిర్‌స్పేస్ సమీపానికి చేరుకుంది. యూటర్న్ అనంతరం తిరిగి భారత గగనతలంలోకి అడుగుపెట్టింది. చివరి నిమిషంలో తలెత్తిన విమానయాన పరిమితులు కారణం కావచ్చని తెలుస్తోంది.

### మధ్యప్రాచ్యానికి 500 విమానాలు రద్దు

ఇరాన్, గల్ఫ్ దేశాల్లో ఎయిర్‌స్పేస్ పరిమితుల కారణంగా మధ్యప్రాచ్యం, ఎంపిక చేసిన అంతర్జాతీయ గమ్యాలకు ఫిబ్రవరి 29 నుంచి మార్చి 3 వరకూ 500కు పైగా విమానాలను రద్దు చేసినట్టు ఈ నెల మొదట్లో ఇండిగో ప్రకటించింది. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్టు తెలిపింది.

# ట్రంప్‌ను చంపడానికి ఇరాన్ కుట్ర?.. ఆ రెండు ప్లాన్స్ ఫెయిల్..

న్యూఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు సంయుక్తంగా ఇరాన్‌తో యుద్ధం చేస్తున్న సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 28వ తేదీన రెండు దేశాలు టెహ్రాన్‌లోని 30 చోట్ల బాంబుల వర్షం కురిపించాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ ప్రాణాలు కోల్పోయారు. ఆయనతో పాటు భార్య, కూతురు, అల్లుడు, మనవడు చనిపోయారు. యుద్ధం పదవ రోజుకు చేరుకుంది. ఇరాన్ ఒంటరిగానే పోరాటం చేస్తోంది. అరబ్ దేశాల్లోని అమెరికా ఎయిర్ బేస్‌లపై దాడులు చేస్తోంది. ఇజ్రాయెల్‌పై మిస్సైల్స్ వర్షం కురిపిస్తోంది.

### ట్రంప్‌ను చంపడానికి కుట్ర..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను చంపడానికి ఇరాన్ కుట్ర చేసినట్లు అమెరికాకు చెందిన ఓ ప్రముఖ మీడియా సంస్థ పేర్కొంది. ఆ ప్రముఖ మీడియా సంస్థ కథనం ప్రకారం.. ఇరాన్ 2024లో రెండు సార్లు ట్రంప్‌ను చంపడానికి కుట్ర చేసింది. ఇందుకోసం టీమ్‌లను కూడా రంగంలోకి దింపింది. 2024లో ట్రంప్ అధ్యక్ష పదవి పోటీలో ఉన్నారు. జోరుగా ప్రచారాలు నిర్వహిస్తూ ఉన్నారు. అమెరికాలోని ఓ ఇరాన్ స్పై ట్రంప్‌ను చంపడానికి అమెరికాకు చెందిన ఇద్దరు హంతకులకు సుపారీ ఇచ్చాడు. అయితే, వీరిద్దరూ పోలీసులకు దొరికిపోయారు. వీరిలో ఒకరిని పాకిస్థాన్‌కు చెందిన ఆసిఫ్ రజా మర్చంట్‌గా గుర్తించారు. 2020లో అమెరికా చేసిన దాడుల్లో ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ కమాండర్ ఖాసీమ్ సోలెమని చనిపోయాడు. దీనికి ప్రతీకారం తీర్చుకోవడానికి ఇరాన్ ట్రంప్‌ను చంపడానికి పూనుకుంది. మరో ప్లాన్‌లో ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్.. ఫర్హాద్ షకేరీ అనే వ్యక్తిని ట్రంప్‌ను చంపడానికి పురమాయించింది. 7 రోజుల్లోనే ట్రంప్‌ను చంపాలని అతడికి ఆదేశాలు జారీ చేసింది. ఒక వేళ ట్రంప్‌ను చంపలేకపోతే.. ప్లాన్‌ను ఎన్నికలు అయిపోయే వరకు వాయిదా వేస్తామని చెప్పింది. ట్రంప్ ఆ ఎన్నికల్లో ఓడిపోతే చంపటం సులభం అవుతుందని ఇరాన్ భావించింది. ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ ఆదేశాల మేరకు షకేరీ న్యూయార్క్‌కు చెందిన కార్లిస్లే రివెరా, జోనాదన్ లోడ్‌హోల్ట్‌లకు సుపారీ ఇచ్చాడు. ట్రంప్‌ను చంపడానికి ప్రయత్నాలు మొదలుపెట్టాడు. దాడి జరగక ముందే పోలీసులు షకేరీని అరెస్ట్ చేశారు. ఇలా రెండు సార్లు ఇరాన్ చేసిన ప్రయత్నాలు ఫెయిల్ అయ్యాయి.

# రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నిక: రిటర్నింగ్ అధికారి

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ నుంచి నామినేషన్ దాఖలు చేసిన ఇద్దరు అభ్యర్థులు రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున వేం నరేంద్ర రెడ్డి, అభిషేక్ మను సింఘ్వీలు రాజ్యసభకు ఎన్నికైనట్లు ఆయన వివరించారు. అందుకు సంబంధించిన పత్రాలను కాసేపట్లో వీరికి అందజేయ నున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఈ పత్రాలను అందుకోవడానికి అభిషేక్ మను సింఘ్వీ తరఫున అడ్వకేట్ సుందర్ చౌహాన్ తెలంగాణ అసెంబ్లీలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకున్నారు. అలాగే మరికాసేపట్లో వేం నరేందర్ రెడ్డి అసెంబ్లీ కార్యాలయానికి రానున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొనున్నారు. రాజ్యసభలో పలువురి సభ్యుల పదవి కాలం ఏప్రిల్‌లో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. గురువారంతో నామినేషన్ల ప్రకియ ముగిసిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ తరఫున తెలంగాణ నుంచి అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి నామినేషన్లు దాఖలు చేశారు. తెలంగాణ అసెంబ్లీలో ఏర్పాటు చేసిన రాజ్యసభ ఎన్నికల కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డికి వీరు తమ నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌తోపాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఇక.. సాయి అనే వ్యక్తి సైతం ఈ రాజ్యసభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. అతడి అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ 10 మంది ఎమ్మెల్యేల సంతకాలు లేకపోవడంతో.. శుక్రవారం ఆ నామినేషన్‌ను తిరస్కరించారు. అలాగే ఇతరులు ఎవ్వరూ నామినేషన్ల దాఖలు చేయలేదు. దీంతో కాంగ్రెస్ నుంచి నామినేషన్ల దాఖలు చేసిన అభిషేక్, వేం నరేందర్ రెడ్డి ఎన్నిక ఏకగ్రీవమైంది.

# నేను టూరిస్ట్‌ను కాదు.. వారికి అండగా నిలబడేందుకు వచ్చా: కవిత

ఖమ్మం జిల్లా,

ఖమ్మం జిల్లాలోని వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతలతో నిర్వాసితులైన బాధిత కుటుంబాలను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈరోజు(సోమవారం) పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆడబిడ్డ దుఃఖం ఎవరికీ మంచిది కాదన్నారు. వెలుగుమట్లలో ఇళ్లు కోల్పోయిన ఆడబిడ్డలు కన్నీళ్లు పెట్టుకుంటున్నారని.. ఇది ప్రభుత్వానికి మంచిది కాదని అన్నారు. ఈ దుఃఖాన్ని కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయం చేయటానికి ఉపయోగించుకుంటున్నాయని ఆరోపించారు. వెలుగుమట్ల నిర్వాసితులకు అండగా నిలబడటానికి వచ్చానని తెలిపారు. 'నేను టూరిస్ట్‌ను కాదు... మీ సమస్యకు పరిష్కారం చూపేవరకూ పోరాడతా' అని కవిత స్పష్టం చేశారు. గతంలో ఇళ్లు కూల్చటానికి బీఆర్ఎస్ వాళ్లు ప్రయత్నాలు చేశారన్నారు కవిత. జిల్లా కలెక్టర్ వచ్చి బాధితులతో మాట్లాడాలని... మంత్రులు వచ్చి బాధితులతో మాట్లాడి వారి సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఎక్కడైతే ఇళ్లు కూల్చారో అక్కడే స్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టి ఇవ్వాలన్నారు. పేదల ఇళ్లపై బుల్డోజర్లు పంపడం న్యాయం కాదని మండిపడ్డారు. పేదల పక్షాన నిలబడి సమస్యకు పరిష్కారం దొరికే వరకూ పోరాడతానని.. ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని కవిత పేర్కొన్నారు.

# భారతీయుల భద్రతకు కేంద్రం కట్టుబడి ఉంది

భారతీయుల భద్రతకు కేంద్రం కట్టుబడి ఉంది

క్రూడ్ ఆయిల్ పరిస్థితిపై భారత ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది


'ప్రధాని మోదీ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు

భారతీయుల కోసం హెల్ప్‌లైన్ నెంబర్లు

గల్ఫ్ దేశాల ప్రభుత్వాలతో భారత ప్రభుత్వం చర్చలు

దేశ ప్రయోజనాలకే అధిక ప్రాధాన్యం

కేంద్ర విదేశాంగ మంత్రి



ఎస్ జై శంకర్

న్యూఢిల్లీ,అన్వేషనేత్రం ప్రతినిధి

పశ్చిమాసియా దేశాల్లో పరిస్థితులపై కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్ సోమవారం రాజ్యసభలో కీలక ప్రకటన చేశారు. పశ్చిమాసియా దేశాల్లో పరిస్థితులను భారత ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోందని అన్నారు. గల్ఫ్ దేశాల్లోని భారతీయుల భద్రతకు కేంద్రం కట్టుబడి ఉందని తేల్చి చెప్పారు. ఆయన మాట్లాడుతూ.. 'ప్రధాని మోదీ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. పశ్చిమాసియా దేశాల్లో ఉన్న భారతీయులను భారత ప్రభుత్వం ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తోంది. గల్ఫ్ దేశాలు భారత్‌కి ముఖ్యమైన వాణిజ్య భాగస్వాములుగా ఉన్నాయి'..'గల్ఫ్ దేశాల్లో ఉన్న భారత రాయబార కార్యాలయాలు భారతీయుల కోసం ఎప్పటికప్పుడు అడ్వైజరీలు జారీ చేస్తున్నాయి. క్రూడ్ ఆయిల్ పరిస్థితిపై భారత ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది. భారతీయుల కోసం హెల్ప్‌లైన్ నెంబర్లు ఏర్పాటు చేశాం. టెహ్రాన్‌లో ఉన్న భారత రాయబార కార్యాలయం పూర్తి స్థాయిలో పనిచేస్తుంది. గల్ఫ్ దేశాల ప్రభుత్వాలతో భారత ప్రభుత్వం చర్చలు జరుపుతోంది. భారత విమానయాన సంస్థలు భారత ప్రజలను వెనక్కి తీసుకువస్తున్నాయి. భారత్ రావాలనుకునేవారికి విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. దోహా, జోర్డాన్‌లో ఉన్నవారికి సాయం అందజేస్తున్నాం ఇరాన్‌లో పరిస్థితులపై ఇరాన్ విదేశాంగ శాఖ మంత్రితో మాట్లాడాను' అని అన్నారు.

### దేశ ప్రయోజనాలకే అధిక ప్రాధాన్యం

క్రూడ్ ఆయిల్ విషయంలో జరుగుతున్న ప్రచారానికి కేంద్ర మంత్రి జై శంకర్ చెక్ పెట్టారు. క్రూడ్ ఆయిల్ కోసం దేశ, ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టబోమని స్పష్టం చేశారు. 'భారతీయుల ప్రయోజనాలకే అత్యంత ప్రాధాన్యత ఇస్తాం. దేశ ప్రయోజనాలే ఎల్లప్పుడూ సర్వోన్నతంగా ఉంటాయి' అని అన్నారు. దేశంలోని చమురు నిల్వలపై ఆయన ధీమా వ్యక్తం చేశారు. గతంలో జై శంకర్ మాట్లాడుతూ.. విశాఖపట్నం, మంగళూరు, పడూర్ మొదలైన వ్యూహాత్మక కేంద్రాలతో పాటు పైప్‌లైన్లు, ట్యాంకులు, సముద్ర నౌకల్లో దాదాపు 4 వేల కోట్ల లీటర్ల చమురు నిల్వలున్నాయని వెల్లడించారు.

# ఒలింపిక్స్ క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తాం

యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీకి అంతర్జాతీయ ప్రమాణాలు

తెలంగాణ క్రీడాకారులకు

పూర్తి సౌకర్యాలు

ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులకు శిక్షణ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీకి అంతర్జాతీయ ప్రమాణాలు కల్పిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఒలింపిక్స్, కామన్ వెల్త్ కోసం తెలంగాణ క్రీడాకారులకు పూర్తి సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. క్రీడాశాఖపై సచివాలయంలో ఈరోజు(సోమవారం) మంత్రులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో సౌకర్యాల కల్పన, అన్ని రకాల క్రీడలకు మైదానాల ఏర్పాటుపై చర్చించారు.

### ఆ స్టేడియాల్లో అన్ని సౌకర్యాలు ఉండాలి..

ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు వీలుగా తెలంగాణలో అన్ని సౌకర్యాలతోపాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణాలు ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఒలింపిక్స్ క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తామని వ్యాఖ్యానించారు. గచ్చిబౌలి అవుట్ డోర్ స్టేడియాన్ని పునరుద్ధరించడంతోపాటు, స్టేడియం ఆవరణలో ఇండోర్ స్టేడియం, యూనివర్సిటీ కాంప్లెక్స్, హాస్టల్ భవనాలు, అన్ని రకాల క్రీడా మైదానాలు, శిక్షణకు అవసరమైన ఇతర సౌకర్యాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ నిర్మాణాలకు సంబంధించి పలు డిజైన్లను పరిశీలించారు. ఈ డిజైన్లకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు.

### ప్రణాళికలు సిద్ధం చేయాలి..

ఒలింపిక్స్, కామన్ వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యం ఇచ్చేలా అధికారులు కార్యాచరణ రూపొందించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఒలింపిక్స్‌లో తెలంగాణ క్రీడాకారుల సత్తా చాటడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని మార్గనిర్దేశం చేశారు. నగరంలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం, ఎల్బీ స్టేడియం, సరూర్ నగర్ స్టేడియాలను భవిష్యత్ అవసరాలు, శిక్షణ, పోటీలకు అనుగుణంగా ఆధునీకరించాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశానికి మంత్రులు వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు శ్రీనివాస రాజు, శేషాద్రి, శాట్స్ ఎండీ సోనీ బాలదేవి, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ జి. కిషోర్, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

### సీఎంతో మంత్రి తుమ్మల భేటీ...

సీఎం రేవంత్‌రెడ్డిని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలసి వివిధ అంశాలపై చర్చించారు. సిద్దిపేట జిల్లాలో నర్మెట్ట ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభోత్సవానికి సమయం



కోరారు. కొహెడ మార్కెట్ పనులను త్వరితగతిన చేపట్టడానికి తగు ఆదేశాలను ఇవ్వాల్సిందిగా సూచించారు. రైతుల సౌకర్యార్థం త్వరలోనే శనగ, పొద్దుతిరుగుడు, మినుము, వేరుశనగ కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వెలుగుమట్లలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని మంత్రి తుమ్మల విన్నవించారు. ఈ విషయంపై సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు.

# పార్లమెంట్‌లో చర్చలను ట్రంప్ ఎలా డిసైడ్ చేస్తారు.. కేంద్రంపై ఎంపీ చామల ధ్వజం

ఢిల్లీ,

పార్లమెంట్ రెండవ విడత బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయని.. ఈ సమావేశాల్లో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం పెట్టామని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష పార్టీల ఎంపీలను, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని మాట్లాడనీ యకుండా స్పీకర్ అడ్డుకుంటున్నారని ధ్వజమెత్తారు. బీజేపీ ఎంపీలు, ఎన్డీఏ ఎంపీలకు లోక్‌సభ స్పీకర్ ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు. స్పీకర్ అనే వ్యక్తి లోక్‌సభలో ఉన్న సభ్యులు అందరికీ సమానంగా మాట్లాడే అవకాశం ఇవ్వాలని సూచించారు. ఈరోజు(సోమవారం) లోక్‌సభ మీడియా పాయింట్‌లో ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. 18వ లోక్‌సభలో ప్రతిపక్షాలకు ఎందుకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని ప్రశ్నించారు.

### తప్పుడు సంకేతాలు ఇచ్చేలా లోక్‌సభ తీరు..

రాహుల్ గాంధీ లోక్‌సభలో మాట్లాడే ప్రతిసారి డిస్టర్బ్ చేస్తున్నారని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. నిశికాంత్ ధూబే, అనురాగ్ ఠాకూర్ లాంటి వాళ్లకు అవసరం లేకపోయినా మైక్ ఇస్తున్నారని ఫైర్ అయ్యారు. దేశంలో ఉన్న ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇచ్చే విధంగా లోక్‌సభను నడుపుతున్నారని ప్రస్తావించారు. కాంగ్రెస్ మహిళా ఎంపీలు ప్రధానమంత్రి నరేంద్రమోదీపై దాడి చేయాలని చూశారని తప్పుడు స్టేట్‌మెంట్ ఇచ్చారని.. అందుకే లోక్‌సభ స్పీకర్‌పై అవిశ్వాసం పెట్టామని అన్నారు. ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంపై లోక్‌సభలో చర్చించాలని డిమాండ్ చేశారు. నరేంద్రమోదీ ప్రధానమంత్రిగా కాకుండా.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాలకు అనుగుణంగా పని చేస్తున్నారని ఆరోపించారు.

# మహిళా దినోత్సవ సందర్భంగా శ్రీ గణేష్ ఎంబ్రాయిడరీ ఉమెన్స్ శక్తి అవార్డును అందుకున్న శ్రీ వరూధిని




**సూర్యాపేట, మార్చ్ 09, అన్వేషనేత్రం:**

మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకుగాను సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన శ్రీ దత్త సాయి బోటిక్స్ ఎంబ్రాయిడరీ, టైలర్స్ అధినేత శ్రీ వరూధిని గారికి అరుదైన సన్మానం దక్కింది వారు సమాజంలో ఉన్న మహిళలను మేల్కొల్పుతూ చేస్తున్న సేవలకు గాను మహిళా దినోత్సవ సందర్భంగా హైదరాబాదులో శ్రీ గణేష్ ఎంబ్రాయిడరీ ఉమెన్స్ శక్తి వారి ఆధ్వర్యంలో షీల్డ్ తో సత్కరించి సన్మానించి సర్టిఫికెట్ ప్రధానం చేశారు ఈ సందర్భంగా వరూధిని మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా శ్రీ దత్త సాయి కంప్యూటరైజుడ్, ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్స్, టైలరింగ్ మా షాపు ఆధ్వర్యంలో నిరుద్యోగులైన మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ లో వర్క్స్ నేర్పించి వారు స్వశక్తిగా నిలబడే లాగా సహకారాలు అందిస్తున్నామని ప్రతి సంవత్సరం బ్యాచ్ వైజ్ గా మహిళలు టైలరింగ్ లో మెలకువలు నేర్చుకొని ఉపాధి పొందుతున్నారని ప్రతి సంవత్సరం ఉచితంగా కంప్యూటరైసుడ్ బోటిక్స్, ఎంబ్రాయిడరీ లో వర్క్ నేర్పిస్తామని మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మహిళలందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం





**సూర్యాపేట, మార్చ్ 09, అన్వేష నేత్రం:**

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని11వవార్డు రాయని గూడెం గ్రామంలో శ్రీ శ్రీ అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మూడు రోజులపాటు కన్నుల పండుగగా స్వామివారి ఉత్సవాలు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు స్థానిక ఆలయ అర్చకులు మరిగంటి ఉపేంద్ర చార్యులు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏ సి సి నాయకులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, స్థానిక మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షది మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక 11వ వార్డు కౌన్సిలర్ ఏలుగురి ఇందిర వీరయ్య గౌడ్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి మా గ్రామంలో చిన్న ఆలయంగా ఉన్న ఆలయానికి మేము చిన్ననాటి నుండి వెళ్లే వారమని ఆలయ అభివృద్ధికి గతంలో నోచుకోలేదని కానీ నేను వార్డు కౌన్సిలర్ గా గెలిచిన కొద్ది సమయం లోనే దాతల సహాయ సహకారాలతో అంగరంగ వైభవంగా మూడు రోజులపాటు వేదమంత్రచారణలతో స్వామి వారి కళ్యాణ మహోత్సవం జరుపుకోవడం మా ఊరి పాడిపంటలు అష్టైశ్వర్యాలకు శుభసూచకమని గ్రామ పెద్దల సహకారంతో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించుకోవడం మహిళా దినోత్సవ రోజున నిర్వహించుకోవడం చాలా సంతోషకరమని తెలియజేశారు కళ్యాణం అనంతరం భారీ అన్నదాన వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి దాతలు కమిటీ పెద్దలు ఎలుగూరి వీరయ్య గౌడ్, గుర్రం వెంకటరెడ్డి, ముత్యం సైదులు, చిత్తలూరి కృష్ణ, నంద్యాల బిక్షం రెడ్డి, నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, ఏలుగురి వెంకటేశం, ఎలుగూరి రాములు, కొప్పుల రాంరెడ్డి, రేపాల దేవేందర్ రెడ్డి, మందాడి రాంరెడ్డి, యలగబోయిన మధు, ఎడ్ల వెంకన్న, నారాయణ వీరారెడ్డి, గ్రామ పెద్దలు మహిళలు భక్తులు పాల్గొన్నారు.

# ఆది జాంబవ ధర్మసమాజ్ సంఘం ఆధ్వర్యంలో టీడబ్ల్యూజేఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పాల్వాయి జానయ్య కు ఘన సన్మానం

సూర్యాపేట,మార్చ్ 09, అన్వేషనేత్రం: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జానయ్య ను ఆది జాంబవ ధర్మ సమాజ్ సంగం అధ్యక్షుడు పడిదల ప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని చర్చి కాంపౌండ్ సర్కిల్ అంబేద్కర్ గారి విగ్రహం వద్ద శాలువా, పూల బొకేతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మారుమూల గ్రామం నుండి సూర్యాపేట పట్టణమునకు వచ్చి వివిధ పత్రికలలో గత 23 సంవత్సరాలుగా పనిచేస్తూ నేడు సూర్య సేన పత్రిక సంపాదకులుగా రానిస్తూ తెలంగాణ ప్రభుత్వం గుర్తింపు పొందిన సంఘం (రిజిస్టర్ నెంబర్: హెచ్ 2843) తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గా ఎన్నిక కావడం తన నిబద్ధత, కృషి, పట్టుదల కు నిదర్శనమని కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో మాదిగ యూత్ ఫోర్స్ రాష్ట్ర నాయకులు దుబ్బ రమేష్, పడిదల శేఖర్, కవి సాగర్, బట్టల బన్ను, కనుకు ప్రసాద్ బన్నీ తదితరులు పాల్గొన్నారు.




# వివాహ మహోత్సవ ఆహ్వాన పత్రికను ఉపాధ్యక్షురాలు గారికి అందజేసిన సురేష్ నాయక్



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు గౌరవ శ్రీమతి జాన్సమ్మ గారిని సోమవారం కొడకండ్ల మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల 12వ తేదీన సురేష్ నాయక్ సోదరుడు నరేందర్ నాయక్ (కీర్తిశేషులు)బిఅమాలి ల ప్రధమ పుత్రిక అయిన ధరావత్ సంగీత వివాహము చందు నాయక్ తో చెరువు ముందు తండాలో నిర్వహించుచున్నందున వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని ఎమ్మెల్యేను కోరినట్లు సురేష్ నాయక్ తెలిపారు.

బొమ్మకల్లు శ్రీ కంఠ మహేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ఠాపనోత్సవంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమాలు, వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం గౌడ్లు మరియు ఆలయ కమిటీ సభ్యులు ఝాన్సమ్మను ఘనంగా సత్కరించారు.



# మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుంది.







**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ అర్బన్ మండలంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు పర్యటించారు..వేములవాడ అర్బన్ మండలం అనుపురం మారుపాక చీర్లవంచ గుర్రవానిపల్లి, కోడుముంజ గ్రామాల్లో 50 లక్షలతో ఐదు మహిళా సమైక్య సంఘ భవన నిర్మాణానికి విప్ శంకుస్థాపన చేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తున్నాయని తెలిపారు





ఈరోజు తొర్రూర్ మాజీ సర్పంచ్ 6 వ వార్డ్ కౌన్సిలర్ పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెదగాని సోమన్న వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు గిరికత్తుల శ్రీనివాస్ సివిఆర్ న్యూస్ రిపోర్టర్, చీలూరి బిక్షపతి పాకాల ఉప సర్పంచ్, మడిపెద్ది కార్తీక్ భారత్ టుడే న్యూస్ రిపోర్టర్ పైండ్ల సంపత్,రాధాయ్య అయ్యాగారు, వెన్నం వెంకట్ తదితరులు

# కళ్యాణ లక్ష్మి -- షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

అన్వేషనేత్రం ప్రతినిధి



పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 14 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి -- షాది ముబారక్ పథకం కింద చెక్కులను పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థికంగా సహాయం చేయడం కోసం ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.






RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ప్రజల సంపదపై ప్రైవేటు పెత్తనమే పి3




**రాష్ట్రంలో నిర్మాణ దశలో ఉన్న 10 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడానికి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సంకల్పించింది. కొంత పెట్టుబడి పెడితే రెండు, మూడు సంవత్సరాల్లో పూర్తి చేయగలిగిన అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవన్న సాకుతో ప్రైవేటు కంపెనీలకు ధారాదత్తం చేస్తున్నారు. దీనిపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత రావడంతో స్వరం మార్చి, తాము ప్రైవేటుపరం చేయడం లేదని, యాజమాన్యం ప్రభుత్వ రంగంలోనే ఉంటుందని ముఖ్యమంత్రితో సహా ప్రభుత్వ నేతలు పదే పదే ప్రకటిస్తున్నారు. అయితే ఒక మంత్రి కేవలం నిర్మాణం పూర్తి చేయడానికే కాంట్రాక్టరును మార్చామని చెప్పగా, మరొక మంత్రి నిర్మాణం పూర్తి చేసి నిర్వహణా బాధ్యత కూడా వారే చూస్తారని అన్నారు.**

ఇలా మంత్రులు ఒకరికొకరు పొంతన లేకుండా మాట్లాడటమే కాకుండా వైసిపి స్వప్రయోజనాల కోసం నియమించిన కాంట్రాక్టర్లను మార్చినందువల్ల తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. మొత్తం ప్రైవేటీకరణ అంశాన్ని తెలుగుదేశం, వైసిపి ల మధ్య రాజకీయ వివాదంగా మార్చే ప్రయత్నం రెండు పార్టీలు చేస్తున్నాయి. ఈ వివాదం నడుస్తుండగానే ముఖ్యమంత్రి అసెంబ్లీలో మాట్లాడుతూ ప్రభుత్వం దగ్గర డబ్బు లేనందువల్ల ఆలస్యం కాకుండా త్వరగా పూర్తి చేయడానికి ప్రభుత్వంతో పాటు ప్రైవేటు భాగస్వామ్యమిచ్చామని 33 సంవత్సరాల తర్వాత ఇది తిరిగి ప్రభుత్వ స్వాధీనమవుతుందని చెప్పారు. ఇంతలోనే మాట మార్చి 66 సంవత్సరాల వరకు పొడిగించే అవకాశం ఉందని సెలవిచ్చారు. అంతేకాకుండా తన ప్రైవేటీకరణ పథకాలను సమర్థించుకోడానికి చైనా సంస్కరణలతో పోలుస్తూ అసెంబ్లీలో పెద్ద ఉపన్యాసం చేశారు. ఈ మాటలు విన్నవారికి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసమే చిత్తశుద్ధితో ఆలోచిస్తున్నట్లు భ్రమలు కలిగే అవకాశం ఉంది. వేల కోట్ల రూపాయల విలువ చేసే ఈ 10 మెడికల్ కాలేజీలను పి3 కిందకు మార్చడం హేతుబద్ధమేనా? తద్వారా ప్రజలకు మేలు జరుగుతుందా లేదా? ఆలోచించాల్సిన అవసరం ఉంది.

## అబద్ధాలతో సమర్ధించుకోలేరు

గత ప్రభుత్వం 2021లో 17 మెడికల్ కాలేజీలను ప్రభుత్వరంగంలో అదీ ఎక్కువ భాగం వెనుకబడిన ప్రాంతాల్లో పెట్టేందుకు నిర్ణయించింది. స్థలాలు కొనుగోలు చేసింది. వీటికి కేంద్ర ప్రభుత్వం వివిధ రూపాల్లో 60 శాతం ఖర్చు భరిస్తుంది. 2024 నాటికి 5 కాలేజీలు పూర్తయి నడుస్తున్నాయి. మరో రెండు కాలేజీలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నా ఎన్నికల అనంతరం కూటమి ప్రభుత్వం ఆపేసింది. ఫ్యాకల్టీని వెనక్కి పంపింది. కేంద్రం కేటాయించిన మెడికల్ సీట్లను తిరస్కరించింది. మిగతావి 20 నుండి 70 శాతం మధ్య నిర్మాణ దశలో ఉన్నాయి. అయితే అదే సమయంలో 107 జీవో తెచ్చి సగం సీట్లు సెల్ఫ్ ఫైనాన్స్ పేరుతో ప్రభుత్వమే అమ్మకానికి పెట్టింది. దీన్ని నాడు వామపక్షాలతో సహా టిడిపి కూడా వ్యతిరేకించింది. ఇప్పుడదే పార్టీ మాట తప్పి మొత్తానికి మొత్తం ప్రైవేటుకి అప్పగిస్తున్నది. తమ తప్పును సమర్ధించుకోడానికి ఆ పది కాలేజీల నిర్మాణం అసలు ప్రారంభమే కాలేదని, ఒట్టి స్థలాలు మాత్రమే ఉన్నాయని సెల్ఫీలు దిగి జనాన్ని తప్పుదారి పట్టిస్తున్నది.

## చంద్రబాబు సమర్ధతకు ఇది పరీక్ష

గత ప్రభుత్వ అనుభవాన్ని బట్టి వీటిని రాబోయే నాలుగైదు ఏళ్లలో పూర్తి చేయవచ్చు. చంద్రబాబు ప్రభుత్వం సమర్ధవంతమైందని చెప్పుకుంటున్నారు కాబట్టి మూడేళ్లల్లో కూడా పూర్తిచేయవచ్చు. తమ సమర్థతను నిరూపించుకోవడానికి మంచి అవకాశం వచ్చినా పి3 పేరుతో వీటిని ప్రైవేటు కంపెనీలకు ధారాదత్తం చేయడాన్ని ఏమనాలి? దీని వల్ల ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకే కాదు అగ్ర కులాల్లోని పేద విద్యార్థులకు కూడా అవకాశాలు తగ్గిపోతాయి. పేద, మధ్య తరగతి వర్గాలకు వైద్యం దూరమవుతుంది. ఇప్పటి వరకు ఎంతో కొంత అందుబాటులో ఉన్న ఎన్‌టిఆర్ వైద్యసేవ ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీల పాలైంది.

# ఎమిరేట్స్ విమానాల్లో పవర్ బ్యాంక్‌లు నిషేధం

**దుబాయ్:**

యుఎఇ జాతీయ విమానయాన సంస్థ ఎమిరేట్స్ విమానాల్లో పవర్ బ్యాంక్‌ల వాడకాన్ని నిషేధించింది. ఈ నిర్ణయం అక్టోబర్ 1 నుండి అమల్లోకి వచ్చింది. కొత్త నిబంధన ప్రకారం, ప్రయాణీకులు తమ క్యాబిన్ బ్యాగేజీలో 100 వాట్-అవర్స్ కంటే తక్కువ సామర్థ్యం గల పవర్ బ్యాంక్‌ను తీసుకెళ్లవచ్చు. కానీ పవర్ బ్యాంక్‌ను విమానం అంతటా ఉపయోగించకూడదు. స్మార్ట్‌ఫోన్‌లు, టాబ్లెట్‌లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ఛార్జ్ చేయడానికి లేదా విమానం సీటులోని విద్యుత్ సరఫరాను ఉపయోగించి పవర్ బ్యాంక్‌లను రీఛార్జ్ చేయడానికి పవర్ బ్యాంక్‌లను ఉపయోగించలేరు. ప్రమాదాలను తగ్గించడానికి, భద్రతను దృష్టిలో ఉంచుకోవడానికి ఈ చర్య తీసుకున్నట్లు ఎమిరేట్స్ అధికారులు తెలిపారు. అన్ని ఎమిరేట్స్ విమానాల్లో సీటులో ఛార్జింగ్ సౌకర్యాలు ఉన్నాయి. అయితే, ప్రయా




ణీకులు తమ ప్రయాణాన్ని ప్రారంభించే ముందు %-% ముఖ్యంగా సుదూర విమానాల్లో %-% తమ పరికరాలను పూర్తిగా ఛార్జ్ చేయాలని ఎమిరేట్స్ తెలిపింది. ప్రయాణీకుల చేతుల్లో ఉన్న అన్ని పవర్ బ్యాంక్‌లు సామర్థ్యం, రేటింగ్ సమాచారాన్ని కలిగి ఉండాలి. పవర్ బ్యాంక్‌లను విమానం యొక్క ఓవర్‌హెడ్ స్టోవేజ్ బిన్‌లో ఉంచకూడదని ఎమిరేట్స్ ఆంక్షలు జారీ చేసింది. వాటిని సీటు జేబులో లేదా వాటి ముందు సీటు కింద ఉన్న బ్యాగ్‌లో ఉంచాలి. చెక్డ్ లగేజీలో పవర్ బ్యాంకులు అనుమతించబడవు. పవర్ బ్యాంకులలో ఉపయోగించే లిథియం బ్యాటరీల వల్ల కలిగే ప్రమాదాలను నివారించడానికి ఈ చర్య తీసుకోబడిందని వారు పేర్కొన్నారు.

## యుద్ధ విమానాల తయారీ పోటీలో అదానీ, టాటా..

న్యూఢిల్లీ : ఐదో తరానికి చెందిన యుద్ధ విమానాలను తయారు చేసేందుకు ఏడు భారతీయ కంపెనీలు రక్షణ మంత్రిత్వ శాఖకు బిడ్లు సమర్పించాయి. అమెరికా, రష్యా, చైనా దేశాలు ఈ తరహా యుద్ధ విమానాలను దేశీయంగానే తయారు చేసుకుంటున్నాయి. వాటి సరసన చేరాలని నిర్ణయించుకున్న రక్షణ శాఖ దేశీయ కంపెనీల నుంచి బిడ్లను ఆహ్వానించింది. అత్యాధునిక మధ్య శ్రేణి యుద్ధ విమానాల (ఎఎంసిఎ) తయారీకి ప్రముఖ సంస్థలైన ఎల్ అండ్ టి, హాల్, అదానీ డిఫెన్స్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్, కల్యాణ్ స్ట్రాటజిక్ సిస్టమ్స్ ముందుకు వచ్చాయి. 2030వ దశకం మధ్య నాటికి ఈ విమానాలు రక్షణ శాఖకు అందుతాయి.

# తొలి ట్రిలియనీర్ దిశగా కుబేర ఎలాన్‌మస్క్ రికార్డు ..!

**ఇంటర్నెట్ :**

**ఎలాన్‌మస్క్ రికార్డు సృష్టించారు. ఫోర్బ్స్ ప్రకారం %% ఎలాన్ మస్క్ చరిత్రలో తొలి వ్యక్తిగా 500 బిలియన్ డాలర్లకుపైగా సంపత్తి కలిగిన వ్యక్తిగా నిలిచారు. ఇది ప్రధానంగా టెస్లా షేర్ల విలువ పెరగడం, ఆయన ఇతర కంపెనీలు.. ఎఐ స్టార్టప్ ఎక్స్ ఎఐ, రాకెట్ కంపెనీ స్పేస్‌ఎక్స్.. విలువ పెరగడం వల్ల సాధ్యమైంది. బుధవారం మధ్యాహ్నం ఫోర్బ్స్ బిలియనేర్స్ జాబితాలో మస్క్ సంపత్తి 500.1 బిలియన్ డాలర్లుగా నమోదైంది. టెస్లా షేర్లు బుధవారం సుమారు 4 శాతం పెరిగి, మస్క్ సంపత్తిలో మరో 7 బిలియన్ డాలర్లు చేరువయ్యాయి. ఈ ఏడాదిలో టెస్లా షేర్లు 14 శాతం పైగా పెరిగాయి. సెప్టెంబర్ 15 నాటికి మస్క్ టెస్లాలో 12.4 శాతం వాటా కలిగి ఉన్నారు.**

## టెస్లా బోర్డు మస్క్‌కి 1 ట్రిలియన్ డాలర్లు పరిహార ప్రణాళిక

వాహన అమ్మకాలు తగ్గడం, లాభాల ఒత్తిళ్లు వంటి సమస్యలతో టెస్లా షేర్లు "ప్రధాన ఏడు టెక్ కంపెనీలు" టెక్ స్టాక్‌లలో తక్కువ పెరుగుదల చూపాయి. ఇటీవల మస్క్ సుమారు 1 బిలియన్ డాలర్లు విలువైన టెస్లా షేర్లు కొని, కంపెనీ భవిష్యత్తుపై విశ్వాసం చూపించారు. గత నెలలో టెస్లా బోర్డు మస్క్‌కి 1 ట్రిలియన్ డాలర్లు పరిహార ప్రణాళిక ప్రతిపాదించింది, అలాగే ఆయనకు ఎక్కువ వాటా ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంది. ఎఐ స్టార్టప్ ఎక్స్ ఎఐ, స్పేస్‌ఎక్స్ కంపెనీల విలువ కూడా ఈ ఏడాదిలో పెరిగాయి. జూలైలో ఎక్స్ ఎఐ విలువ సుమారు 75 బిలియన్ డాలర్లుగా ఉంది. సిఎన్‌బిసి ప్రకారం %% ఎక్స్ ఎఐ 200 బిలియన్ విలువను సాధించడానికి ప్రయత్నిస్తోంది. కానీ మస్క్ ఆ సమయంలో ఇలాంటి ప్లాన్ లేదని చెప్పారు.రానున్న రోజుల్లో మార్కెట్ విలువను భారీగా పెంచేందుకు టెస్లా ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. రానున్న రోజుల్లో రోబోట్యాక్సీ, ఎఐ మార్కెట్ విస్తరణ వంటి లక్ష్యాలను పెట్టింది. ఈ పనితీరు లక్ష్యాలను ఎలాన్‌మస్క్ సాధిస్తే ప్రతిపాదిత ప్రోత్సాహక ప్యాకేజీ కింద ఆయనకు భారీగా షేర్లు సమకూరనున్నాయి. దాదాపు 900 బిలియన్ డాలర్లు సమకూరనున్నట్లు అంచనా. దాంతో ఆయన సంపద విలువ ట్రిలియన్ డాలర్లు దాటిపోవచ్చని అంచనా. అయితే ప్రస్తుతం ఆయన కొన్ని సవాళ్లను ఎదుర్కొంటున్నారు. చైనాలోని బీవైడీ తదితర కంపెనీల నుంచి పోటీ కూడా పెరిగింది. జర్మనీలో కూడా అమ్మకాలు పడిపోయాయి. ఈయూ దేశాల్లోను ఇదే పరిస్థితి. భారీ విస్తరణ అంచనాలను వెల్లడించింది.

## రెండవ అతి సంపన్నుడిగా లారీ ఎల్లిసన్

స్పేస్‌ఎక్స్ సుమారు 400 బిలియన్ డాలర్ల విలువతో ఇన్సైడర్ షేర్లు విక్రయించి నిధులు సమీకరించడానికి ప్రయత్నిస్తోందని జూలైలో బ్లూమ్బెర్గ్ తెలిపింది. ఈ కంపెనీల విలువ పెరగడం వల్ల మస్క్ సంపత్తి ఇప్పటివరకు రానంత ఎక్కువ స్థాయికి చేరింది. ఒరాకిల్ స్థాపకుడు లారీ ఎల్లిసన్ రెండవ అతి సంపన్నుడిగా, సుమారు 350.7 బిలియన్ డాలర్లు సంపత్తి కలిగి ఉన్నారు.




RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

# గూగుల్‌లో 100 మంది ఉద్యోగులపై వేటు

**గూగుల్ :**

టెక్ దిగ్గజం గూగుల్ మరోసారి ఉద్యోగులపై వేటు వేసింది. క్లౌడ్ విభాగంలో డిజైన్ సంబంధిత రంగాల్లో పనిచేసే 100 మందిని ఈ వారం తొలగించినట్లు సీఎన్‌బీసీ వెల్లడించింది. వీరిలో క్వాంటిటేటివ్ యూజర్ ఎక్స్‌పీరియన్స్ రీసెర్చ్ బృందం, ప్లాట్‌ఫామ్ అండ్ సర్వీస్ ఎక్స్‌పీరియన్స్ టీం లో సభ్యులు అధికంగా ఉన్నారు.వీరు వినియోగదారుల తీరును డేటా, సర్వేలు, రీసెర్చ్ ఆధారంగా విశ్లేషించే రోల్స్‌లో పనిచేస్తున్నారు. వీరు ఇచ్చే సమాచారం ఆధారంగా గూగుల్ ప్రొడక్ట్‌లను డిజైన్ చేస్తుంది. దీంతోపాటు కొన్నిరకాల క్లౌడ్ డిజైన్ టీమ్‌లను సగానికి కుదించినట్లు తెలుస్తోంది. తాజాగా ఉద్యోగాలు కోల్పోయినవారిలో అత్యధికంగా అమెరికన్లే ఉన్నారు. ఇక మిగిలినవారిని ప్రత్యామ్నాయ పోస్టుల్లో నియమించింది. కృత్రిమ మేధలో కీలకంగా మారేందుకు గూగుల్ చేపట్టిన పున: వ్యవస్థీకరణలో భాగంగానే ఈ లేఆఫ్‌లు విధించారు. గత నెల జెమినీ, ఏఐ ఓవర్ వ్యూ విభాగాల్లో పనిచేస్తున్న 200 మందికి పైగా కాంట్రాక్ సిబ్బందిని గూగుల్ తొలగించింది. ఈ చర్యలతో ఆ సంస్థలోని చాలామంది సిబ్బందిలో ఉద్యోగ భద్రత, తక్కువ వేతనాలు వంటివాటిపై ఆందోళన చెందుతున్నారని వైర్డ్ సంస్థ కథనంలో పేర్కొంది. అయితే ఉద్యోగులు పని వాతావరణంపై మేనేజ్‌మెంట్‌ను ప్రశ్నించినందుకే ఈ చర్యలు తీసుకొన్నట్లు ప్రచారం కూడా జరిగింది. ఇక ఈ ఏడాది ప్రారంభంలో క్లౌడ్ విభాగంలో సిబ్బందిని గణనీయంగా తగ్గించింది. తమ వ్యాపారానికి కీలక విభాగాలకు దృష్టిసారించాల్సిన అవసరం ఉందని నాడు గూగుల్ పేర్కొంది. గ్లోబల్ బిజినెస్, ప్లాట్‌ఫామ్స్ అండ్ డివైజెస్ డివిజన్‌లో కూడా తన సిబ్బందిని తగ్గించుకుంది. ఇక 2025 ప్రారంభంలో మానవ వనరుల విభాగం, హార్డ్‌వేర్, సెర్చ్, యాడ్స్, మార్కెటింగ్, ఫైనాన్స్, కామర్స్ విభాగాల ఉద్యోగులకు వాలంటరీ ఎగ్జిట్ ప్యాకేజీని ప్రకటించింది.

## మిడిల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి

గూగుల్ మేనేజ్‌మెంట్‌లోని వరుస క్రమాన్ని బాగా తగ్గిస్తోంది. మూడోవంతు మధ్యస్థాయి మేనేజర్లను తొలగించింది. చిన్న టీంలను పర్యవేక్షించేవారు ఈ జాబితాలో ఉన్నారు. నిర్ణయాలు వేగంగా తీసుకోవడం, కార్యకలాపాలను ఓ దారిలోకి తీసుకురావడానికి ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. 2024 డిసెంబర్ నాటికి లేఆఫ్‌ల తర్వాత 1,83,323 మంది ఉద్యోగులు ఈ సంస్థలో పనిచేస్తున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన.,గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు









అన్వేషనేత్రం ప్రతినిధి

1).నార్కెట్‌పల్లి మండలం బ్రహ్మణవెల్లంల గ్రామానికి రావుల వెంకట్ రెడ్డి కుమారుడి వివాహానికి హాజరైయారు..2).రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామ సర్పంచ్ మల్లారెడ్డి కుమార్తె వివాహానికి హాజరైయారు..3).నకిరేకల్ మండలం తాటికల్ గ్రామానికి చెందిన గాదగోని కొండయ్య కుమారుడి వివాహ నిశ్చితార్థ కార్యక్రమనికి హాజరైయారు..4).రామన్నపేట మండల మాజీ్రాజూ చైర్మన్ నంద్యాల బిక్షంరెడ్డి కుమారుడి వివాహానికి హాజరైయారు..

## 99 రోజుల ప్రజా పాలన







నకిరేకల్ నియోజకవర్గం :-అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నకిరేకల్ పట్టణంలో నిర్వహించిన 2ఖ రన్ కార్యక్రమాన్ని గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు జెండా ఊపి ప్రారంభించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక ద్వారా పట్టణాలు, గ్రామాలు సమగ్ర అభివృద్ధి సాధించే దిశగా పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పట్టణాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచడం, ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించడం, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం ఈ ప్రణాళిక యొక్క ప్రధాన లక్ష్యమని అన్నారు.ప్రజలంతా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని ఎమ్మెల్యే గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, యువత మరియు పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# శ్రీశ్రీ బంగారు మైసమ్మ తల్లి 09వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల



నకిరేకల్ నియోజకవర్గం :-అన్వేషనేత్రం ప్రతినిధి

కేతేపల్లి మండలం ఉప్పలపహడ్ గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్న శ్రీశ్రీ బంగారు మైసమ్మ తల్లి 09వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు అవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ గ్రామ దేవత అయిన బంగారు మైసమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం ఈ బ్రహ్మోత్సవాలను గ్రామస్థులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనందదాయకమని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని నిర్వాహకులకు సూచించారు..

## పట్టువస్త్రాలంకరణ









అన్వేషనేత్రం ప్రతినిధి


1).కేతేపల్లి మండలం ఉప్పలపహడ్ గ్రామానికి చెందిన ఏర్పుల సందీప్ కుమారుడి డోలహోరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని దీవించి.,2).కేతేపల్లి మండల కేంద్రానికి చెందిన వీరబోయిన వీరయ్య కుమార్తె నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి హజరై చిన్నారులను ఆశీర్వదించిన.,గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు






నకిరేకల్ మండలం పాలెం గ్రామానికి చెందిన ఆలకుంట్ల నర్సింహ కుమారుడి వివాహానికి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన., గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు






# శ్రీలింగమంతులస్వామిని దర్శించుకొన్న ఎమ్మెల్యే జైవీర్







నిడమనూరు : అన్వేషనేత్రం ప్రతినిధి

యాదవుల ఆరాధ్యదైవం శ్రీలింగమంతలస్వామిని ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ సోమవారం దర్శించుకొన్నారు. లింగమంతులస్వామి మూలవిరాట్టు, కల్యాణవేదికపై ఉన్న దేవతమూర్తులను ఎమ్మెల్యే దర్శనం చేసుకొన్నారు. కల్యాణవేదిక వద్ద యాదవుల భేరి, డోలు వాయిథ్యాలు మోది(వాయించి) భక్తులను అలరించారు. డోలు వాయిథ్యాలమోతకు ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు కూడా ఓ లింగా.. ఓ లింగా అంటూ నాయకులు నృత్యాలు చేశారు. ఎర్రబెల్లి గుట్ట ప్రధానద్వారం వద్ద స్వామివార్లకు ఎమ్మెల్యే కొబ్బరికాయలు కొట్టి, ఆయ్యగార్లకు కానుకలు చెల్లించారు. ఎమ్మెల్యే వెంట ఎమ్మెల్సీ కేతవత్ శంకర్‌నాయక్, రాష్ట్ర యువజన నాయకుడు ఎడవెల్లి వల్లభారెడ్డి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ చైర్మన్ చంద్రారెడ్డి, మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, ఎర్రబెల్లి సర్పంచ్ ఐతగోని మధు, మొలక శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్ ఫోరం మాజీ అధ్యక్షుడు పోలె డెవిడ్, స్థానిక నాయకులు ఉన్నారు.






# తెలంగాణ ఉద్యమంలో దరువు పాత్ర అభినందనీయం




## -టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ

హైదరాబాద్:మార్చి9

తెలంగాణ ఉద్యమంలో ఆత్మబలిదానాలు చేసుకున్న విద్యార్థుల త్యాగాలను ప్రపంచానికి చాటి చెప్పేలా కృషి చేయడమే కాకుండా, పాలకుల కళ్లు తెరిపించడానికి దరువు సాంస్కృతిక వేదిక చేసిన కృషి అభినందనీయమని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(టీయూడబ్ల్యూజె) రాష్ట్ర అధ్యక్షులు కే.విరాహత్ అలీ అన్నారు. ఈ సంస్థ ఉత్తమ సాహిత్యం, ఆలోచింపజేసే పాటలతో తెలంగాణ సమాజాన్ని జాగృతం చేసిందని ఆయన కొనియాడారు. దరువు సాంస్కృతిక సంస్థ 25యేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో, ఏప్రిల్ లో నిర్వహించనున్న "దరువు జాతర" పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం నాడు హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విరాహత్ అలీ మాట్లాడుతూ ఇరవై ఐదేండ్ల క్రితం పోరాటాల గడ్డ సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పురుడు పోసుకున్న దరువు సంస్థ, ఉస్మానియా యూనివర్సిటీతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో వేలాది మంది విద్యార్థులకు ఉద్యమ చైతన్యాన్ని అందించి, లక్షలాది మంది ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నదని ఆయన అన్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు దరువు ఎల్లన్న మాట్లాడుతూ దరువు సాంస్కృతిక వేదిక ఏర్పడి 25 ఏళ్ళు పూర్తయిన నేపథ్యంలో 'దరువు జాతర' పేరిట ఏప్రిల్ 20న రవీంద్రభారతిలో భారీ సాంస్కృతిక సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. సంస్థ అధ్యక్షుడు దరువు అంజన్న మాట్లాడుతూ, ఈ సభకు కళాకారులు , ఉద్యమకారులతో పాటు పలువురు ప్రముఖులు హాజరువుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో దరువు సంస్థ ప్రతినిధులు దుర్గం భాస్కర్, వరంగల్ రవి, దరువు రమేష్, తిరుమల, అందె క్రిష్ణ, కిందిపాక యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహంలో ప్రత్యేక పూజ






అన్వేషనేత్రం ప్రతినిధి

ఈరోజు మిర్యాలగూడ పట్టణంలోని వైదేహి టౌన్ షిప్ నందు తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్ గారి నూతన గృహ ప్రవేశ మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి గారు, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి –దీూ= గారు, మీాజ శంకర్ నాయక్ గారు, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ గారు, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ గార్లు పాల్గొన్నారు... వారి నూతన గృహంలో ప్రత్యేక పూజలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను ఆశీర్వధించారు... ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కౌన్సిలర్స్, సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు..









అన్వేషనేత్రం

## ర్యాలీ నిర్వహించి నిరసన





అన్వేషనేత్రం ప్రతినిధి

రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆదేశానుసారం ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ వద్ద రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలు అమలు పరుచుట కొరకై ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమం చేయడమైనది..... ఈ కార్యక్రమం యాదాద్రి జిల్లా అధ్యక్షులు బూసి మహేష్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించగా కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరెళ్ల రమేష్ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరైనారు. వీరిరువురు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేవెళ్ల డిక్లరేషన్ సాక్షిగా దళితులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల ఆర్థిక సహాయంతో పాటు మూడు ఎకరాల సాగు భూమిని ఇవ్వాలన్నారు. అసైన్డ్ భూములను పట్టాలు చేసి అమ్ముకొనుటకు హక్కులు కల్పించాలని దానితోపాటు కార్పోరేట్ విద్యాసంస్థలలో 25 శాతం ఉచిత విద్యను కచ్చితంగా అమలు చేయాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ కార్పొరేషన్ కు 15 వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. తోళ్ల పరిశ్రమ శాఖకు 10000 కోట్ల రూపాయలు కేటాయించి లీడక్యాప్ భూములను పరిరక్షించుటకు చైర్మన్ నియమించి మాదిగ యువతకు ఉపాధి కల్పించాలన్నారు అనంతరం జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బైరపాక నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల ఉప్పలయ్య, నియోజకవర్గ ఇన్చార్జ్ బొట్ల శ్రీనివాస్ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం మహేందర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంఘ స్వామి బాల్యంలో పరశురాములు, జిల్లా ఉపాధ్యక్షులు వెల్మజాల యాదగిరి చెల్లూరు యాదగిరి, జిల్లా కార్యదర్శి ఇటికాల శ్రీనివాస్, కలకుట్ల రమేష్,జిల్లా నాయకులు బైరపాక సురేష్, మండలాల అధ్యక్షులు కృష్ణ, దుబ్బాసి శ్రీనివాస్, వంగపల్లి చిరంజీవి,ఇటికాల అంజయ్య, మేకల కుమార్, పరమేష్ నల్ల మధు, పాంగల రవి, నత్తి కృష్ణ కే చంద్రయ్య, వి రమేష్, ఎం కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చలో కలెక్టరేట్ ర్యాలీ

అన్వేషనేత్రం ప్రతినిధి



రాజ ల సంక్షేమ పథకాల సాధనకై మాదిగ దండోరా చలో కలెక్టరేట్ ర్యాలీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ గారి ఆధ్వర్యంలో ఎస్సీల సంక్షేమ పథకాల సాధనకై జిల్లా కలెక్టర్ గారికి సంక్షేమ పథకాల అమలుకై మెమోరాండాలు ఇవ్వడం జరిగింది. మార్చి 30న ఇందిరా పార్క్ లో జరిగే నిరాహారదీక్షకి ఇప్పటినుండే ప్రతి గ్రామం నుండి ఎమ్మార్పీఎస్ నిర్మాణం జరపండి. వేలాదిమందిగా ఇందిరాపార్క్ కి తరలిరండి. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం వేలాది మంది త్యాగాలు అలుపెరుగని పోరాటం అలుపెరుగని ఆశయాల ఫలితంగా ఏబిసిడి వర్గీకరణ నావ తీరం చేసుకున్నది ఎస్సీ వర్గీకరణ విషయంలో విజయం సాధించినప్పటికీ యావత్ మాదిగ సమాజం నిరంతరం ఎదుర్కొంటున్న ఆర్థిక సామాజిక సమస్యలు మాత్రం అలాగే ఉన్నాయి వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది .బాబాసాహెబ్ అంబేద్కర్ గారు అందించిన రాజ్యాంగ ఫలాలను జనాభా దామాషా ప్రకారం మనకు రావాల్సిన వాటను సాధించుకునేందుకు మేడి పాపన్న మాదిగ గారి నాయకత్వంలో మరో చారిత్రాత్మక పోరాటానికి సమయం ఆసన్నమైంది .ప్రభుత్వాలు మారాయి కానీ మాదిగల తలరాతలు మాత్రం మారలేదు గత ప్రభుత్వాల మోసాలను తిప్పి కొట్టి మార్పు కోసం కాంగ్రెస్ వైపు నిలిచిన మాదిగ జాతికి నేడు నిరాశే ఎదురవుతుంది.చేవెళ్ల డిక్లరేషన్ సాక్షిగా ఇచ్చిన హామీలు నీటి ముటలయ్యాయి. డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ అభయా హస్తం ఎక్కడ? 12 లక్షల ఆర్థిక సహాయం ఏమయింది? నిధులు లేని ఎస్సీ కార్పొరేషన్ కు చైర్మన్ నియమించారు కానీ ,నిధుల ఊసే లేదు. భూముల దోపిడీ లీడ్ క్యాప్ భూములు , దళితుల అసైన్డ్ భూములను నేడు అన్యక్రాంతం అవుతున్నాయి .నిరుద్యోగ మోసం రుణాల పేరుతో అప్లికేషన్లు చేయించుకొని నిరుద్యోగుల ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లింది. మిత్రులారా! మన వాటా మనం అడిగితేనే వస్తుంది ... మార్చి 30 లోపు రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ సంక్షేమ శాఖకు15000 వేల కోట్లు కేటాయించి బ్యాంక్ షూరిటీ లేని రుణాలు ఇవ్వాలని హెచ్చరించారు. లేని పక్షంలో వేలాది మంది తొ నిరసన కార్య కార్యక్రమాలు చేపట్టి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ను గద్దె దింపుతామన్నారు.ఈ కార్యక్రమంలో . ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రామాంజి సైదులు మాదిగ. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మేడి నరసింహ మాదిగ, రాష్ట్ర నాయకులు కుర్తాల నాగయ్య మాదిగ,రాష్ట్ర నాయకులు కొండేటి నరేష్ మాదిగ , జిల్లా నాయకులు ఎమ్మార్పీఎస్ ఎర్ర యాదగిరి మాదిగ,జిల్లా నాయకులు ఎల్లయ్య మాదిగ ,జిల్లా నాయకులు మధు మాదిగ ,జిల్లా నాయకులు ఎర్రోళ్ల శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు పోతం సహదేవుడు మాదిగ, ఎన్ఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జి మాతంగి హరి కృష్ణ మాదిగ, ఎంఎస్ఎఫ్ దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు కొండ్రపల్లి నాగేష్ మాదిగ. దేవరకొండ అధికార ప్రతినిధి అందుగుల సీతయ్య మాదిగ, చందంపేట మండల అధ్యక్షులు కొండ్రపల్లి నాగేష్ మాదిగ, నేరేడు గుమ్మ మండల అధ్యక్షులు బుడియాపాక జానయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ దేవరకొండ పట్టణ అధ్యక్షులు పొట్ట ప్రభు మాదిగ, గుడిపల్లి మండల అధ్యక్షులు ఎర్ర వంశీ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

## వినతి పత్రం సమర్పించిన దళితరత్న కోండ్ర ఎల్లయ్య

అన్వేషనేత్రం ప్రతినిధి






మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ అడిషనల్ కలెక్టర్ అనిల్ కుమార్ గారికి వినతి పత్రం సమర్పించిన దళితరత్న కోండ్ర ఎల్లయ్య మాదిగ మరియు వారి బృందం ఈరోజు మహబూబాబాద్ జిల్లా వీ౼ూ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బోడ ఎల్లయ్య మాదిగ ఆధ్వర్యంలో వీ౼ూ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్ మాదిగ గార్ల పిలుపు మేరకు మహబూబాద్ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి మాట్లాడి వినతి పత్రం సమర్పించినారు. ఈ కార్యక్రమంలో వీ౼ూ జాతీయ కార్యదర్శి కోండ్ర ఎల్లయ్య మాదిగ మాట్లాడుతూ.

ముఖ్యమంత్రి గారు మీరు ఇచ్చిన హామీలను పరిష్కరించండి

1) డా.బి.ఆర్ అంబేద్కర్ సహాయ నిధి పథకం క్రింద ప్రతి దళిత కుటుంబానికి 12,00,000 లక్షల రూపాయలు తక్షణమే అందజేయాలి.

2) అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి 3 ఎకరాల వ్యవసాయ సాగు భూమిని తక్షణమే కేటాయించాలి.

3) జీవో నెంబర్ 58-59 ప్రకారం పట్టాలు ఇచ్చి అమ్ముకునే హక్కును కూడా కల్పించాలి.

4) విద్యా రిజర్వేషన్ లలో కార్పొరేట్ విద్యాసంస్థల్లో 25% ఉచిత విద్యను కచ్చితంగా అమలు చేయాలి.

5) రాజ కార్పొరేషన్ నిధులు కార్పొరేషన్ శాఖకు 15,000/- కోట్లు కేటాయించాలి. సబ్సిడీ రుణాలు వెంటనే దళితులందరికీ అమలు చేయాలి.

6) ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించి 20,000/- కనీస వేతనం ఇవ్వాలి.

7) లీడ్ క్యాప్ పునరుద్ధరణ:-తోళ్ల పరిశ్రమలకు 10,000/- కోట్లు కేటాయించి ఆ శాఖకు చైర్మన్ నియమించి తోళ్ల పరిశ్రమ ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి.

8) తెలంగాణలో ఉన్న రాజ నిరుద్యోగ యువతకు తక్షణమే నోటిఫికేషన్లు ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ కై కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించాలి లేనిచో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో నాయకపోడు సేవా సంఘం జిల్లా అధ్యక్షులు పులి శ్రీను, మహజన మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి జన. రాధ,వీ౼ూ మహిళా జిల్లా కార్యదర్శి కుక్కల సుధారాణి ఇరుగు భాస్కర్, కోండ్ర శ్రీనివాస్, చుక్క బాలకృష్ణ, కందిపాటి నాగరాజు, తిరుపతి,చాగంటి రవి, మల్లెపాక ఉమా, బొడ్డు మంగమ్మ, జయ,రజిత,అరుణ, జయరాజు, గంగా, పార్వతి సుమారు 100మంది పాల్గొన్నారు.

ఇట్లు, బోడ ఎల్లయ్య జిల్లా అధ్యక్షులు ఇట్లు, కోండ్ర ఎల్లయ్య జాతీయ కార్యదర్శి ఇట్లు, కేదాసి మోహన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్

## వినతి పత్రం

అన్వేషనేత్రం ప్రతినిధి

ఖమ్మం జిల్లా. ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు ఎల్ వి ఆర్ దళిత రత్న అవార్డు గ్రహీత ఖమ్మం జిల్లా ఇన్చార్జి ఆధ్వర్యంలో ఈరోజు ఖమ్మం కలెక్టరేట్లోని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది.. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల కలెక్టర్లకు ఎస్సీ మాదిగలకు దళిత బంధు బదులు అంబేద్కర్ అభయ హస్తం కింద 12 లక్షల రూపాయలు ఇస్తానన్నారు రాజీవ్ యువశక్తి లోన్లు ఇస్తానన్నారు చాలామంది ఆన్లైన్ చేసి ఉన్నారు కానీ




ఇవ్వలేదు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఇంతవరకు కేటాయించలేదు ఎస్సీ కార్పొరేషన్ నిధుల కార్పొరేషన్ శాఖకు 15 వేల కోట్లు కేటాయించాలి సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి గతంలో ఇచ్చినటువంటి దళిత బంధు స్కీము కొంతమందికి అన్ని డబ్బులు ఇచ్చారు కొంతమందికి సగం డబ్బులు ఇచ్చి సగం డబ్బులు ఇవ్వలేదు వారికి వెంటనే బతుకు తెరువు కోసం వారు పెట్టుకున్నటువంటి స్కీము వెంటనే మంజూరు చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో గ్రామాలలో చనిపోతే స్మశాన వాటిక లేదు స్మశాన వాటిక స్థలం వెంటనే కేటాయించాలి.. భూదాన్ భూముల్లో ఖమ్మంలో నష్టపోయిన ప్రతి కుటుంబానికి 15వ తారీకు లోపు మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు హామీ ఇచ్చారు వెంటనే అమలు చేయాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ముస్లింల నిరుపేద కుటుంబాలే రాష్ట్రవ్యాప్తంగా నష్టపోతున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్న మా కుటుంబాలకు న్యాయం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ గారికి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు ఎల్.వి.ఆర్ దళిత రత్న అవార్డు గ్రహీత ఖమ్మం జిల్లా ఇంచార్జ్. జిల్లా నాయకులు పుట్టపింజర వెంకటరత్నం మాదిగ జిల్లా నాయకులు కుక్కల రాములు మాదిగ చింతకాని మండల అధ్యక్షులు సింగారపు బాబురావు మాదిగ హెచ్ వెంకటేశ్వర్లు మాదిగ ముదిగొండ మండల అధ్యక్షులు కొత్తపల్లి నరసింహ మాదిగ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ మేళ్లచెరువు నాగేశ్వరావు మహిళా మండలి అధ్యక్షురాలు మేళ్లచెరువు నాగమణి మాదిగ కృషి ఉపేందర్ కురి నరసింహ శేఖర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కృతజ్ఞతా అభివందనాలు...

మేడి పాపన్న మాదిగ.

రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నేటి కలెక్టర్లకు వినతి పత్రాలు సమర్పించుట కార్యక్రమాన్ని దాదాపు 20 జిల్లాలలో జన సమూహంతో వెల్లి వినతి పత్రాలు సమర్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఎం ఆర్ పి ఎస్. జాతీయ నాయకులకు రాష్ట్ర నాయకులకు జిల్లా అధ్యక్షులకు నియోజకవర్గ ఇన్చార్జి లకు మండల అధ్యక్షులకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా హృదయపూర్వక ఉద్యమాభి వందనాలు తెలియజేస్తూ. ఇదే ఉత్సాహం పట్టుదలతో మార్చి 30 న హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద నిర్వహించే నిరాహార దీక్షకు వేలాదిమందిగా తరలివచ్చి నిరాహార దీక్షను విజయవంతం చేయవలసిందిగా మీ అందరిని కోరుచున్నాము.మేడి పాపన్న మాదిగ రాష్ట్ర అధ్యక్షులు. దళిత రత్న కేదాసి మోహన్ మాదిగ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్.మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ.



## చలో కలెక్టరేట్ ర్యాలీ

అన్వేషనేత్రం ప్రతినిధి

సంక్షేమ పథకాల సాధనకై మాదిగ దండోరా చలో కలెక్టరేట్ ర్యాలీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ గారి పిలుపుమేరకు మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కోహిర్ లాజర్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల రవికుమార్ మాదిగ రాష్ట్ర యువసేన అధ్యక్షులు మంచాల యాదగిరి మాదిగ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బొల్లం జ్యోతి గారు మహిళా ప్రధాన కార్యదర్శి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శులు భాగ్య అక్కగారు మేడ్చల్ జిల్లా మహిళ అధ్యక్షురాలు అమృత గారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాచుపల్లి యాదయ్య గారు కుత్బుల్లాపూర్ ప్రెసిడెంట్ రాజేందర్ గారు ఏపీ సీనియర్ నాయకుడు అంజి గారు మురళి గారు, సత్తి గౌడ్ గారు వీరి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారికి ఎస్సీల సంక్షేమ పథకాల సాధనకై జిల్లా కలెక్టర్ గారికి సంక్షేమ పథకాల అమలుకై మెమోరాండాలు ఇవ్వడం జరిగింది. మార్చి 30న ఇందిరా పార్క్ లో జరిగే నిరాహారదీక్షకి ఇప్పటినుండే ప్రతి గ్రామం నుండి ఎమ్మార్పీఎస్ నిర్మాణం జరపండి. వేలాదిమందిగా ఇందిరాపార్క్ కి తరలిరండి. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం




వేలాది మంది త్యాగాలు అలుపెరుగని పోరాటం అలుపెరుగని ఆశయాల ఫలితంగా ఏబిసిడి వర్గీకరణ నావ తీరం చేసుకున్నది ఎస్సీ వర్గీకరణ విషయంలో విజయం సాధించినప్పటికీ యావత్ మాదిగ సమాజం నిరంతరం ఎదుర్కొంటున్న ఆర్థిక సామాజిక సమస్యలు మాత్రం అలాగే ఉన్నాయి వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది .బాబాసాహెబ్ అంబేద్కర్ గారు అందించిన రాజ్యాంగ ఫలాలను జనాభా దామాషా ప్రకారం మనకు రావాల్సిన వాటను సాధించుకునేందుకు మేడి పాపన్న మాదిగ గారి నాయకత్వంలో మరో చారిత్రాత్మక పోరాటానికి సమయం ఆసన్నమైంది .ప్రభుత్వాలు మారాయి కానీ మాదిగల తలరాతలు మాత్రం మారలేదు గత ప్రభుత్వాల మోసాలను తిప్పి కొట్టి మార్పు కోసం కాంగ్రెస్ వైపు నిలిచిన మాదిగ జాతికి నేడు నిరాశే ఎదురవుతుంది.చేవెళ్ల డిక్లరేషన్ సాక్షిగా ఇచ్చిన హామీలు నీటి ముటలయ్యాయి. డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ అభయా హస్తం ఎక్కడ? 12 లక్షల ఆర్థిక సహాయం ఏమయింది? నిధులు లేని ఎస్సీ కార్పొరేషన్ కు చైర్మన్ నియమించారు కానీ ,నిధుల ఊసే లేదు. భూముల దోపిడీ లీడ్ క్యాప్ భూములు , దళితుల అసైన్డ్ భూములను నేడు అన్యక్రాంతం అవుతున్నాయి .నిరుద్యోగ మోసం రుణాల పేరుతో అప్లికేషన్లు చేయించుకొని నిరుద్యోగుల ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లింది. మిత్రులారా! మన వాటా మనం అడిగితేనే వస్తుంది ... మార్చి 30 లోపు రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ సంక్షేమ శాఖకు15000 వేల కోట్లు కేటాయించి బ్యాంక్ షూరిటీ లేని రుణాలు ఇవ్వాలని హెచ్చరించారు.



## ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నుండిమాదిగల ను దూరం చేయవద్దు ( పిడమర్తి రవి )

అన్వేషనేత్రం ప్రతినిధి

వక్కలగడ్డ తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద కులమైన మాదిగలను కాంగ్రెస్ పార్టీలో కొంతమంది కుట్ర చేసి అణిచివేస్తున్నారని రావలసిన అవకాశాలను రానీయకుండా పార్టీలో మేనేజ్ చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకుడు పిడమర్తి రవి ఆరోపించారు ఈరోజు ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మాట్లాడుతూ రాష్ట్రంలో పెద్ద కులాన్ని పక్కకు పెట్టడం వల్ల కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులో నష్టం జరుగుతుందని వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఆలోచించి మాదిగల కు న్యాయం చేయాలని కోరారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మాదిగ ఉద్యోగుల సభలో మాదిగల కోసం మాట్లాడిన తీరును మాదిగల పెట్టిన డిమాండ్లు అంగీకరించినందుకు సీఎంకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఆ సభలో పెట్టిన డిమాండ్లను పరిష్కారం త్వరగా చేయాలని ముఖ్యమంత్రిగా రిని కోరుతున్నాం. రానున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ నియామకాల్లో మాదిగలకు అవకాశాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నాం వక్కలగడ్డ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో రెండు ఎస్సీ నియోజకవర్గాలలోను మాల ఉప కులాలకు చెందిన వారే ఎమ్మెల్యేలుగా ఉన్నారని మాదిగల కి ఎటువంటి అవకాశం దక్కలేదని అదేవిధంగా ఈ మధ్య జరిగిన ఏదులాపురం మున్సిపాలిటీలో కూడా మాలలకే అవకాశం దక్కిందని మాదిగలకు అన్యాయం జరిగిందని ఆరోపించారు యదలాపురంలో 30 ఏళ్లుగా పార్టీ కోసం




కష్టపడిన మాదిగలు ఉండగా వారికి కూడా అవకాశం ఇవ్వకపోవడం శోచనీయమని తమ సొంత ప్రయోజనాల కోసం పార్టీని ఫణంగా పెట్టవద్దని కాంగ్రెస్ పార్టీ కి మాదిగలను దూరం చేయవద్దని కనీసం ఇప్పటికైనా రాబోయే నామినేటెడ్ పదవులను మరియు పార్టీ పదవులలోనూ జిల్లాలోనూ మరియు రాష్ట్రస్థాయిలోనూ జనాభా దామాషా ప్రకారం మూడింట రెండు వంతులు మాదిగలకు కేటాయించి న్యాయం చేయాలని ఖమ్మం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు మరియు మంత్రులు మాదిగ సామాజిక వర్గానికి పదవులు ఇవ్వవలసిందిగా ముఖ్యమంత్రి గారికి మరియు పిసిసి అధ్యక్షులకు సిఫార్సు చేయవలసిందిగా వినం రంగా వేడుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బొబ్బిలి భరత్ చంద్ర జిల్లా ఎస్సీ సెల్ నాయకులు తోళ్ల రాకేష్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కష్టాల క్రాంతి కుమార్ మరియు ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ మాదిగ కార్యకర్తలు పాల్గొన్నారు

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434